చెస్ టోర్నీలో కడప క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప : నెల్లూరులోని సిల్వర్ ఓక్స్ స్కూల్లో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల ఓపెన్ చెస్ టోర్నమెంట్లో కడపకు చెందిన క్రీడాకారిణులు తేజోమయి, లక్ష్మి మనుశ్రీ తమ ప్రతిభను చాటారు. అండర్ - 15 బాలికల విభాగంలో తేజోమయి 5వ స్థానం, అండర్- 11 విభాగంలో లక్ష్మిమనుశ్రీ 5వ స్థానం సాధించి ట్రోఫీలు అందుకున్నారు. ఈ టోర్నమెంట్ లో మొత్తం 266 మంది చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల ఓపెన్ చెస్ టోర్నమెంటులో కడపకు చెందిన క్రీడాకారిణులు తేజోమయి, లక్ష్మీమనుశ్రీ తమ సత్తా చాటి ట్రోఫీలను అందుకోవడం హర్షించదగ్గ విషయమని వైఎస్ఆర్ జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి అనీస్ దర్బారి అన్నారు. ఇద్దరు క్రీడాకారిణులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

ట్రోఫీ అందుకుంటున్న క్రీడాకారిణి

కలెక్టరేట్ ఎదుట నిరసనల హోరు

పులివెందుల వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులను తొలగించడం అన్యాయమని ఆప్కాస్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఇన్‌ఛార్జి సిఇఒ శ్రీనివాస ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. మరో వైపు గ్రామీణ పేదల వలసలు నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బద్వేల్, గోపవరం, పోరుమామిళ్ల, మైదుకూరు పట్టణాలలో ప్రభుత్వ భూములలో ఇల్లు నిర్మించుకుని నివాసం ఉన్నవారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇలా కలెక్టరేట్ సోమవారం నిరసనలతో హోరెత్తింది.

ఆందోళన చేస్తున్న వ్య.కా.స నాయకులు, పేదలు

- ఒక వైపు ఆప్కాస్ కార్మికుల తొలగింపునకు వ్యతిరేకంగా..
- మరో వైపు భూ పంపిణీ చేయాలంటూ వ్య.కా.స ఆధ్వర్యంలో ఆందోళనలు

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు,యూనియన్ నాయకులు

కార్మికుల తొలగింపు అన్యాయం

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య

ప్రజాశక్తి - కడప అర్బన్

పులివెందుల వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులను తొలగించడం అన్యాయమని ఆప్కాస్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. వెంకటసుబ్బయ్య, సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి పేర్కొన్నారు. కార్మికుల తొలగింపునకు నిరసనగా సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను తొలగించడం వెనుక సిఇఒ ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు వెటర్నరీ కళాశాల ప్రిన్సిపల్‌గా శ్రీనివాస ప్రసాద్ వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పులివెందుల వ్యవసాయ పరిశోధన కేంద్రానికి ఇన్‌ఛార్జిగా సిఇఒగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇన్‌ఛార్జిగా వచ్చినప్పటి నుంచి అక్కడ పనిచేస్తున్న 25 మంది కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తూనే వస్తున్నారని చెప్పారు. ఇప్పుడు ఉన్నట్టు ఉండి 'మీరు విశ్వం ఏజెన్సీకి' వెళ్లాలని కార్మికులను గత నెల నుంచి భయభ్రాంతులకు గురిచేస్తూ ఉన్నారని పేర్కొన్నారు. ఆప్కాస్‌లో ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు చేయాలని ఆప్కాస్ వారు తమకు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారని, అలా కాకుండా తమతో సెక్యూరిటీగా విధులు చేయిస్తున్నారని తెలిపారు. ఆఫీస్ సబార్డినేట్స్‌గా కొనసాగించాలని ఇన్‌ఛార్జి సిఇఒను కోరగా 'మీరు ఆప్కాస్‌కు అవసరం లేదు, ఇంటికి వెళ్లండి అనే పద్ధతిలో మాట్లాడడం సమంజసం కాదని చెప్పారు. విశ్వం ఏజెన్సీ వారితో రహస్య ఒప్పందం చేసుకుని కొంతమందిని సెక్యూరిటీగా నియమించుకుని 25 మందిని విధులకు హాజరుకానికుండా ఆటంకం కలిగిస్తున్న ఇన్‌ఛార్జి సిఇఒను సస్పెండ్ చేయాలని, అలాగే పులివెందల వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో ఆప్కాస్ ఉద్యోగస్తుడు లక్ష్మీప్రసాద్ అనే వ్యక్తి అక్కడ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారని, ఆయన కూడా 25 మంది కార్మికులను నానా విధాలుగా ఇబ్బందులు గురి చేస్తూ విధులకు హాజరు కాకుండా ఆటంకం కలుగజేస్తున్నారని వీరిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే ఆప్కాస్‌ను కొనసాగించాలని వద్దు అనే నిర్ణయం ఇంతవరకు స్పష్టంగా ప్రకటించలేదని, కానీ పులివెందుల వ్యవసాయ పరిశోధన కేంద్రం ఇన్‌ఛార్జి సిఇఒ మాత్రం అతి ఉత్సాహంతో 25 మంది కార్మికులను విధులకు హాజరు కాకుండా ఆటంకం కలిగించడం వెనుక ఆంతర్యం ఏమిటి అనేది అర్థం కాని విషయం అన్నారు. ఇన్‌ఛార్జులుగా ఉన్న వ్యక్తులు కొత్తవారిని విధుల్లోకి చేర్చుకోవడం కానీ తొలగించడం కానీ చేయడం ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కడ లేదని పేర్కొన్నారు.తక్షణమే ఇన్‌ఛార్జి సిఇఒ శ్రీనివాస ప్రసాద్ మీద చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు రామ్మోహన్, కమిటీ సభ్యులు మహేష్, జిల్లా కమిటీ సభ్యులు గోపి, ఆప్కాస్ యూనియన్ నాయకులు పవన్, ఉదయ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పేదలకు భూ పంపిణీ చేయాలి

కలెక్టరేట్ వద్ద ధర్నాలో వ్య.కా.స. నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - కడప అర్బన్

గ్రామీణ పేదల వలసలు నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీ అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వి. అన్వేష్, ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వ్య.కా.స. ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పేదలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం విభజన ఏర్పడి 11 ఏళు అయిందని తెలిపారు. అప్పటి నుంచి పరిపాలించిన టిడిపి, వైసిపి, ప్రస్తుత కూటమి ప్రభుత్వం గ్రామీణ పేదలకు భూ పంపిణీ అమలు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. వైసిపి, టిడిపి, బిజెపి రాజకీయ పలుకుబడి కలిగిన వారు, ధనవంతులు, ఇతర జిల్లాలకు చెందిన వారు పెద్ద ఎత్తున జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని దొంగ పట్టాలు, పాసు పుస్తకాలు ఆన్‌లైన్ బినామీ పేర్లతో లక్ష ఎకరాలు అనుభవిస్తున్నారన్నారు. ఆ భూములను స్వాధీనం చేసుకోవటంలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం, స్థానిక రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఒక ఎకరం భూమి రద్దు చేయలేదని తెలిపారు. విద్యుత్ అధికారులు ప్రభుత్వ భూములలో పట్టాలు ఉన్నాయా లేవా చూడకుండా ఎక్కడపడితే అక్కడ బోర్లకు విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు పెద్ద ఎత్తున అమరుస్తున్నారని పేర్కొన్నారు. ఆ భూముల్లో విద్యుత్ కనెక్షన్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. బద్వేల్, గోపవరం, పోరుమామిళ్ల, మైదుకూరు పట్టణాలలో ప్రభుత్వ భూములలో ఇల్లు నిర్మించుకుని నివాసం ఉన్నవారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టం పనిచేసిన కూలీలు అందరికీ 12 వారాల నుంచి డబ్బులు చెల్లించకుండా బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వాపోయారు. చట్టంలో ప్రతి శనివారం డబ్బులు చెల్లించాలని ఉన్నా, 15 రోజులు ఇవ్వకపోతే వడ్డీతో సహా చెల్లించాలని చట్టంలో ఉన్నా ప్రభుత్వం నెలల తరబడి బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వల్లూరు, సింహాద్రిపురం, అట్లూరు మండలాలలో ఈ నెలలో ఉపాధి పనులు చేస్తూ పని ప్రదేశంలో కూలీలు చనిపోతే రూ.50 వేలు నష్టపరిహారం ఇస్తామని అన్నారని, అది దహన క్రియల కే సరిపడుతుందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే సమ్మర్ అలవెన్సులు పనిముట్లకు, మజ్జిగ నీళ్లకు అన్నిటికీ కోత విధించిందన్నారు. వలసలు నివారించాలంటే ఉపాధి హామీలో ఏడాదికి 200 రోజులు పనులు, నేటి ధరలకు అనుగుణంగా రూ.600 వేతనం చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లను పరిష్కరించాలని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు వినతి పత్రం సమర్పించారు. ధర్నాకు ముందుగా మహావీర్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వీరయ్య, నరసయ్య, సురేష్ బాబు, అట్లూరు, మైదుకూరు, బ్రహ్మంగారి మఠం, బద్వేల్ రూరల్, గోపవరం మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఆవాజ్ రాష్ట్ర అబ్దుల్ సుభాన్

వక్ఫ్ భూములను కార్పొరేట్లకు అప్పగించేందుకు కుట్ర

- చట్టం కాకముందే 99 ఏళ్ల లీజుకు ప్రతిపాదనలు
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - కడప అర్బన్

వక్ఫ్ బిల్లు చట్టం కాకముందే కేంద్రం కార్పొరేట్లకు 99 ఏళ్లకు లీజు ప్రతిపాదనలు తయారు చేసిందని, అల్ప సంఖ్యాక వర్గాల రక్షణ, రాజ్యాంగ హక్కులు కాలరస్తున్నాయని వక్తలు పేర్కొన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అధ్యక్షతన 'వక్ఫ్ బోర్డు సవరణ చట్టం –రాజ్యాంగ బద్ధత సవాళ్లు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి, ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ 2014 నుంచి కేంద్రంలో కొలువై ఉన్న బిజెపి ప్రభుత్వం, రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాల ముఖ్య మంత్రులు వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు చట్టం కాకముందే, ఇన్ని వేల ఆస్తులు స్వాధీనం చేసుకుంటామని బెదిరింపులకు దిగారన్నారు. ధార్మిక బోర్డులలో పరమతస్తులను నియమించే నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమన్నారు. జస్టిస్ సచార్ కమిటీ ముస్లిం ధార్మిక సంస్థల ఆస్తుల రక్షణకు అనేక ప్రతిపాదనలు చేశారని ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. 1000 ఏళ్ల క్రితం దేశాన్ని పాలించిన నవాబులు దాతృత్వం తో ఇచ్చిన ఆస్తుల దస్తావేజులు లేవని బై యూజర్ పేరిట ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటాను అనడం బిల్లు చట్టరూపం కాకముందే 52 కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు 99 సంవత్సరాలకు లీజులు ప్రధాన నగరాల్లోని విలువైన స్థలాలను, భవంతులను ఇవ్వటానికి ప్రతిపాదనలు ముందుగానే తయారు చేసుకోవడం అప్రజాస్వామిక చర్య అన్నారు. బాబ్రీ మసీదు మొదలుకుని చార్మినార్ వరకు దేశంలో మైనార్టీలపై హిందుత్వ ఫాసిస్టు భావాజాలంతో దాడులు జరుగుతున్నాయని, దేశంలోని మానవతావాదులు, లౌకికవాదులు, గణతంత్ర భావాలు కలిగిన వారు, ప్రజాస్వామ్యవాదులు, సామ్యవాదులు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ముస్లిం యేతర సమాజాలు ముస్లింలకు అండగా, సంఘీభావంగా నిలబడాల్సిన అవసరం నేడు దేశంలో ఏర్పడిందన్నారు. గతంలో ధార్మిక సంస్థల్లో మహిళలు బోర్డు మెంబర్లుగా ఉండేవారని, బిజెపి మనువాద ప్రభుత్వం మహిళల ప్రాతినిధ్యాన్ని తిరస్కరిస్తూ చట్టాలు చేస్తోందని విమర్శించారు. ఇది భారత రాజ్యాంగం ఆర్టికల్ 14కు పూర్తిగా వ్యతిరేకమన్నారు. ప్రశ్నించే వారందరినీ అర్బన్ నక్సలైట్ల పేరుతో దేశద్రోహ కేసులు పెట్టి హింసిస్తున్నారని, చివరికి దేశ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ చీఫ్ రాహుల్ గాంధీని, సుప్రీం కోర్టు న్యాయమూర్తులను కూడా ఈ కోవలోకి చేరుస్తున్నారని ఇదే పరిస్థితి కొనసాగితే దేశంలో నియంతృత్వం వస్తుందని ప్రజాస్వామ్యం కనుమరుగవుతుందని హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కన్వీనర్ డబ్ల్యూ రాము, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా అధ్యక్షులు ఓబయ్య, దళిత మిత్ర సంఘం నాయకులు రామాంజనేయులు ఆవాస్ జిల్లా అధ్యక్షులు పఠాన్ చాంద్ బాషా, బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు పగిలి గుర్రప్ప, డాక్టర్ రామచంద్రారెడ్డి, న్యాయవాది రమేష్ బాబు, ముస్లిం జెఎసి జిల్లా కన్వీనర్ బాబు భాయ్, బిసి సంఘం రాష్ట్ర నాయకులు బి.సి. రమణ, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన సమితి నాయకులు బి.గురుమూర్తి, ఓ.సి.సంఘం వ్యవస్థాపకులు శ్రీనివాసుల రెడ్డి, ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ డాక్టర్.గోపాల్, హేతువాద సంఘం జిల్లా కార్యదర్శి సి.ఆర్.వి.ప్రసాద్, డాక్టర్ గౌస్ పీర్, లోక్ సత్తా నాయకులు కృష్ణ, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు డాక్టర్ శ్రీనివాసులు, స్వతంత్ర పాస్టర్లు అసోసియేషన్ నాయకులు విజయభాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.ఎ. సత్తార్, హైకోర్టు న్యాయవాది అలీ ఖాన్, సిపిఎం నగర కార్యదర్శి ఏ.రామ్మోహన్, వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల, మైనార్టీ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

బియ్యం లారీని వదిలేయడంలో ఆంతర్యం ఏమిటి? : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : డిఎస్‌పి పూతి భావన స్వయంగా స్వాధీనం చేసుకున్న బియ్యం లారీని ప్రొద్దుటూరు తహశీల్దార్ తనిఖీ కానీ, విచారణ కానీ లేకుండా వదిలేయడంలో ఆంతర్యమేమిటని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ప్రశ్నించారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని తనకార్యాలయంలో విలకర్ల సమావేశంలో మాట్లాడుతూ డిఎస్‌పి పూతి భావన స్వయంగా ఒక బియ్యం లారీని అదుపులోకి తీసికొని ప్రొద్దుటూరు రూరల్ పోలీసు స్టేషన్‌లో ఉంచారని చెప్పారు. 2,3 రోజుల అనంతరం అవి కర్నాటకలో జరిగిన గ్రామపంచాయతి వేలంలో కొనుగోలు చేసిన బియ్యమని, వాటిని జమ్మలమడుగులో స్టోరేజీ చేసి పాలిష్ పట్టి చెన్నైకి తరలించే బియ్యమని బిల్లులు చూపారని జమ్మలమడుగు తహసీల్దార్ తెలిపారని చెప్పారు. ప్రొద్దుటూరు తహశీల్దార్‌కు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వదిలేశారని వివరించారు. అవి అక్రమ రవాణా చేసే చౌక బియ్యం కాని పక్షంలో వాటిని స్వాధీనం చేసుకున్న రోజే బిల్లులు ఎందుకు చూడలేదని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు మండలం దొరసానిపల్లెకు చెందిన మునివర అనే వ్యక్తి క్రికెట్ బెట్టింగ్ ఆడడం మానుకొని 15 ఏళ్ళు అయిందని, అతను తప్పు చేశాడని నిరూపిస్తే క్షమాపణ చెబుతానని అన్నారు. దొంగలు ఇళ్లను కొల్లగొట్టి కోట్ల రూపాయలు దోచుకుంటుంటే డిఎస్‌పి పరిశీలించాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. మునివరను కేసులో పెట్టమని ఓ రాష్ట్రస్థాయి పోలీస్ అధికారి చెప్పడంతోనే పెట్టారని తెలిపారు. మునివరను కేసులో పెడితే నరసింహ అనే పెద్ద క్రికెట్ బుకీతో డబ్బులు మాట్లాడుకోవచ్చు అన్న విధంగానే కేసు నమోదయినట్లు అనుమానం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనందభార్గవరెడ్డి, ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, గురివిరెడ్డి పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : స్థానిక రూరల్ పరిధిలోని కల్లూరు గ్రామంలో ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవులు నిర్వహిస్తున్న బండలాగుడు పోటీలను సోమవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజురెడ్డి ప్రారంభించారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి యువకులు, రైతులు పోటీలను చూడటానికి రావడంతో ప్రాంగణం నిండి పోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బండలాగుడు పోటీలు ప్రాచీన పద్ధతులకు పెట్టింది పేరు అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇప్పటికీ ఎక్కడ బండలాగుడు పోటీలుంటే అక్కడికి వాలిపోతారన్నారు. కార్యక్రమంలో నాయకులు నంద్యాల భార్గవ్ రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కల్లూరు నిరంజన్ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు చంద్రన్న వరం

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రమాణ స్వీకారంలో డిఎస్‌సి ప్రకటనపై తొలి సంతకం చేసి, 10 నెలల్లో అమల్లోకి తెచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబులు అభినందనీయులని, ప్రకటన నిరుద్యోగులకు వరమని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ పేర్కొన్నారు. హరి టవర్స్‌లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ రాక్షస పాలనలో ఒక్క డిఎస్‌షి కూడా విడుదల చేయక నిరుద్యోగులను మోసం చేశారని చెప్పారు. పైగా డిఎస్‌సి వల్ల ఉపయోగం ఏమిటని హేళనగా వైసిపి నాయకులు మాట్లాడారని చెప్పారు. ఎస్‌సి వర్గీకరణకు దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా 16,437 ఉపాధ్యాయ ఉద్యోగ నియామకానికి శ్రీకారం ప్రభుత్వం చుట్టిందన్నారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఎస్‌పి ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్‌పి స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు, డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

ఐదు టిప్పర్లు సీజ్

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల

మండలంలోని చిలమకూరులో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ మైనింగ్ వద్ద ఐదు టిప్పర్లను సీజ్ చేసినట్లు సోమవారం సిఐ నరేష్ బాబు తెలిపారు. ఈ టిప్పర్లు చట్ట విరుద్ధంగా అధిక లోడుతో మైనింగ్‌లో నుంచి నాప రాయిని సిమెంటు పరిశ్రమ లోనికి తరలిస్తున్నాయని తెలిపారు. అధిక లోడుతో వెళ్తున్నందున అయిదు టిప్పర్లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

ముదురుతున్న 'అల్ట్రాటెక్' వివాదం

కొన్ని రోజులుగా అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలో కాంట్రాక్టుల వివాదం ముదురుతోంది. గత బుధవారం మైనింగ్‌లో నుంచి సిమెంటు పరిశ్రమకు నాపరాయిని తరలించే టిప్పర్లను కొందరు అడ్డుకున్నారని కలెక్టర్ వద్ద అల్ట్రాటెక్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఎస్‌పికి ఆదేశించడం, ఎస్‌పి ఆదేశాల అనుసారం అప్పటినుంచి ట్రిప్పర్లను అడ్డుకోకుండా పోలీసు పహారా ఏర్పాటు చేశారు. ముందు టిప్పర్లను అడ్డగించిన 12 మందిపై కేసు నమోదు చేశారు. ఇలా జరుగుతున్న క్రమంలో ఆదివారం ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కడపలో ప్రెస్ మీట్ పెట్టి స్థానికులకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అల్ట్రాటెక్‌కు చెందిన బసంతరావు, రమేష్ తనతో మాట్లాడారని, వన్ బై వన్ కాంట్రాక్టులు మీరు చెప్పిన వారికి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఇంతవరకు ఒకటి కూడా ఇవ్వలేదన్నారు. అన్ని వైసిపికి చెందిన వారికే ఇస్తున్నారని చెప్పారు. సిమెంటు ధర స్థానికుల నుంచి రూ.40 ఎక్కువ తీసుకుంటున్నారని పక్కన జిల్లాల వారికి, ప్రక్క రాష్ట్రాల వారికి రూ.40 ధర తక్కువ ఎందుకని ప్రశ్నించారు. పరిశ్రమల వల్ల పొల్యూషన్ సమస్య ఎక్కువగా ఉందని భూములు పాడయ్యాయని వివరించారు. ఈనేపథ్యంలో క్రమంలో సోమవారం సదరు నాపరాయిని మైనింగ్ నుంచి సిమెంట్ పరిశ్రమలోకి తరలించే టిప్పర్లనే సిఐ సీజ్ చేశారు. ఈ విషయం స్థానికులలో చర్చనీయాంశం అయింది.

సీజ్ చేయబడిన ఐదు టిప్పర్లు

కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మోకాలిపై నిల్చుని నిరసన తెలియజేస్తున్న కార్మికులు

మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన

ప్రజాశక్తి- కడప అర్బన్

నగరపాలక సంస్థలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ యూనియన్ నాయకులు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం మోకాళ్లపై నిల్చుని కార్పొరేషన్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ నాయకులు కంచుపాటి శ్రీరాములు, ఇత్తడి ప్రకాష్ మాట్లాడుతూ పారిశుధ్య పనిని నమ్ముకుని ఈ ప్రభుత్వం మేలు చేస్తుంది.. ఆ ప్రభుత్వ మేలు చేస్తుందని. అని ఇనాళ్ల కార్మికులు ఎదురు చూస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. 20, 30 సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేశారని పేర్కొన్నారు. అందుకు ప్రతిఫలంగా చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం ఒట్టి చేతులతో గెంటివేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రెండు, మూడు సంవత్సరాల కిందట చేరిన 1,50,000 మందిని సచివాలయ సెక్రెటరీ వ్యవస్థలోని వారిని పర్మిట్ చేశారని తెలిపారు. 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కనీస గుర్తింపు కార్డు కానీ, అనుభవ సర్టిఫికెట్ కానీ, రిటైర్మెంట్ ఫండ్, పెన్షన్ లాంటిది ఏది వర్తింప చేయక గత ప్రభుత్వంపై సాధింపుగా ఆప్కాస్ కార్మికులను తొలగిస్తున్నారని చెప్పారు. చేతనైతే మీరు మీరు తెల్చుకోవాలే తప్ప కార్మికులు కడుపు కొట్టే ఈ కఠినమైన నిర్ణయాన్ని తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులు లాగా వయో పరిమితి పెంచాలని కోరారు. లేని పక్షాన తమ న్యాయమైన డిమాండ్ నెరవేర్చుకునేందుకు ఆందోళన బాటలో ఎంతవరకైనా వెళ్లేందుకు సిద్ధమని హెచ్చరించారు. అవసరమైతే పూర్తిస్థాయి సమ్మెకు వెళ్లడానికైనా సిద్ధమని, ఆమరణ దీక్షకు వెళ్లి న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చుకుంటామని తెలిపారు. ఇందుకు కార్మికులందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుంకర రవి, కంచుపాటి తిరుపాలు, సుంకర కిరణ్, రొడ ఆదం, కొండయ్య, ప్రభాకర్, ఆర్.శీను, నాగరాజు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన స్పందించి నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభాభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో జెసి అదితిసింగ్, డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడుతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారించాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శ్రీనివాసులు, వెంకటపతి, జడ్‌పి సిఇఒ ఓబులమ్మ, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జెసి అదితి సింగ్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నగర కమిటీ నాయకులు

ఆచార్యుల కాలనీలో బోగస్ పట్టాలు రద్దు చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని 15వ డివిజన్ సరోజిని నగర్ దగ్గర ఉన్న ఆచార్యుల కాలనీలో బోగస్ పట్టాలు సృష్టిస్తున్న దళారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జెసి అతిథి సింగ్‌ను సిపిఎం కడప నగర కమిటీ బృందం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ మాట్లాడుతూ 15వ డివిజన్‌లో ఉన్న ఆచార్యుల కాలనీ దాదాపు 30 సంవత్సరాల కిందట ఏర్పాటు అయిందని తెలిపారు. ఇప్పటికి అక్కడ మౌలిక వసతులు, రోడ్లు డ్రెయినేజీ, మంచినీటి సమస్య పరిష్కరించడంలో పాలకులు, అధికార యంత్రాంగం విఫలం చెందారని చెప్పారు. ఇంటి పట్టాలు, ఇళ్ల స్థలాలు దళారుల చేతిలో ఉన్నాయని, భూకబ్జాదారులు యథేచ్ఛగా అమ్ముకుంటున్నారని ఇందులో రెవెన్యూ అధికారుల పాత్ర ఉందని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్న వారికి, క్రిస్టియన్ మైనార్టీలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. కాని పట్టాలు మాత్రం కొంతమంది వ్యక్తుల దగ్గర పట్టాలు వాపోయారు. ఇప్పుడు వాటిని కొంతమంది బినామీ పేర్లతో దొంగ పట్టాలు సృష్టించి అమ్ముకుంటున్నారని వీటిపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు విచారణ జరిపి భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విచారణ జరిపి ఇల్లు లేని నిరుపేదలకు ఆచార కాలనీలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.దస్తగిరి రెడ్డి, నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, గోవిందు, నరసింహ పాల్గొన్నారు.

ప్రిన్సిపల్‌పై చర్యలకు జాప్యమెందుకు?

ప్రజాశక్తి-కడప అర్బన్ : జమ్మలమడుగు నియోజకవర్గంలోని కొండాపురంలో ఉన్న గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పై అధికారులు చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని, ఆమెకు వత్తాసు పలుకుతున్న డిసిఒపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి,యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాహుల్, ఎఐఎస్‌బి జిల్లా కన్వీనర్ రాజేంద్ర, పిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఎపిపిఎ కన్వీనర్ భాస్కర్ మాట్లాడుతూ కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఆమె భర్త పై అనేక ఆరోపణలు వస్తున్నాయని చెప్పారు. పైగా ఇద్దరిపైనా కేసు నమోదు కూడా నమోదయ్యాయని తెలిపారు. ఆరోపణలు, కేసులు కలిగిన వ్యక్తిని అక్కడే ప్రిన్సిపల్‌గా కొనసాగించడంలో ఆంతర్య మేమిటని ప్రశ్నించారు. విద్యార్థులలో అభద్రతాభావం కలుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో మిగతా గురుకుల పాఠశాలలో పర్యవేక్షణ లోపం కనపడుతుందని దానికి అనేక సంఘటనలు, ఉదాహరణలు ఉన్నాయన్నారు. తక్షణమే అధికారులు కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్ రాముడు

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. సోమవారం స్థానిక అంకాలమ్మ గుడి సమీపంలోని పలు వీధులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేయకుండా చెత్త బండికి ఇవ్వాలని ప్రజలకు సూచించారు. అధికారులు ప్రతినిత్యం పర్యవేక్షణ చేస్తూ వీధులను శుభ్రంగా ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పులివెందుల మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు, లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజాశక్తి - కడప అర్బన్

డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు డిఎస్‌సి అభ్యర్థులతో కలిసి పాలాభిషేకం చేశారు. సోమవారం వెంకట సాయి కోచింగ్ సెంటర్లు డిఎస్‌సి అభ్యర్థులతో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిఎన్ఎస్ఎఫ్ సంతకం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేశారని గుర్తు చేశారు. పరీక్షల నిర్వహణ కోసం విద్యాశాఖ మంత్రి చెలవ చూపారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని చెప్పారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మసాపేట శివ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఏటూరు లోకేష్, రెడ్డి భార్గవ్, మీడియా కో-ఆర్డినేటర్ విశ్వనాథ్, నగర అధ్యక్షుడు అనిల్, కార్యదర్శి వినయ్, ప్రధాన కార్యదర్శి అరుణ్, అధికార ప్రతినిధి హాస్మిన్, కమిటీ నాయకులు శ్రీకాంత్, నారాయణ, బాబు, సుబ్బు, ఎస్సి సెల్ నగర అధ్యక్షులు ఓబులేష్, ప్రధాన కార్యదర్శి రాయుడు, కార్యదర్శి జీవన్, దండు సుబ్బు, వీరయ్య పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - వల్లూరు

వల్లూరు గణేష్ పురంలో అభ్యుదయ ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ప్రముఖ సంతాన సాఫల్య వైద్య నిపుణులు డాక్టర్ వై.ప్రమోద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు సంబంధించిన అన్ని వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తామని చెప్పారు. సంతానం లేక బాధపడుతున్న దంపతులకు కూడా డాక్టర్ కన్సల్టేషన్ ఉచితమన్నారు. తమ వంతు సామాజిక బాధ్యతతో ఉచిత స్త్రీ వ్యాధులు, సంతాన సాఫల్య వైద్య శిబిరాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంతాన లేమితో బాధపడుతున్న దంపతులకు ఉచితంగా కౌన్సెలింగ్ ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేస్తామన్నారు. శిబిరానికి విచ్చేసే మహిళలు, గర్భిణులు, సంతానలేమి దంపతులు తమ వెంట పాత రిపోర్టులను తీసుకురావాలన్నారు. శిబిరానికి వచ్చిన వారికి 30 రోజుల వరకు మాత్ర శ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో ఉచిత ఓపి సౌకర్యం ఉంటుందని తెలిపారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత అపాయింట్‌మెంట్ కోసం 9505046850, 9989575494లలో సంప్రదించాలని ఆమె కోరారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

ప్రజాశక్తి - వేముల

భూసార పరీక్షలు తప్పని సరి అని ఎఒ చెన్నారెడ్డి పేర్కొన్నారు. స్థానిక కొత్తపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని ఎఒ పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతూ తమ పొలాలు భూసార పరీక్షలు చేయించుకోవాలని

భూసార పరీక్షలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

తెలిపారు. 2025-26 సీజన్‌కు గాను వేముల మండలం మొత్తానికి 528 మట్టి నమూనాలు సేకరించాలని ఉన్నతాధికారులు లక్ష్యం నిర్దేశించారన్నారు. ఒక్కొక్క రైతు సేవ కేంద్రం పరిధిలో దాదాపు 60 మట్టి నమూనాలు సేకరించాలని తెలిపారు. రైతులు తమ పొలాల్లో మట్టి నమూనాలను సేకరించి, తమ పొలాల్లో నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి పోషకాలు లభ్యత, ఉదజని సూచిక, లవణ సాంద్రత, సేంద్రీయ కర్బనం మొదలగు పోషకాలు ఎంత పరిమాణంలో ఉన్నాయి అనే విషయాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకొని పంటలు సాగు చేసినట్లయితే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చని పేర్కొన్నారు. రైతులు స్వచ్ఛందంగా వచ్చి రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి భూసార పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జి సంతోష్, వీఆర్ఏ ప్రసన్న కుమార్, రైతులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

ప్రజాశక్తి - వేముల

మండలంలోని స్థానిక గొంది వెల్ల పంచాయతీలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి 1వ వార్షికోత్సవ సందర్భంగా కల్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు నిత్య

ఉరేగింపులో శ్రీభూదేవి సమేత వెంకటేశ్వరస్వామి

తిరు కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా, మంత్రోచ్ఛారణలు, వేద పారాయణాలు, మంగళ వాయిద్యాలు మధ్య గడియారం కిరణ్ కుమార్ శర్మ చే నిర్వహించారు. ఆ సమయంలో ఆలయ ప్రాంగణంలో 'నమో వెంకటేశాయ, గోవిందా' అనే నామస్మరణతో మార్మోగింది. అనంతరం శ్రీదేవి సమేత వేంకటేశ్వరస్వామి వార్షికోత్సవ సందర్భంగా గొంది వెల్ల గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్య అన్నదానం చేశారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కోలాటం, చెక్కభజన కార్యక్రమం ప్రజలను, భక్తులను ఆకట్టుకున్నాయి.

క్రైం కార్నర్

17 మందిపై కేసు నమోదు

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని నందిపల్లెలో చోటు చేసుకున్న ఘర్షణలో ఇరు గ్రూపులకు చెందిన 17 మందిపై కేసు నమోదు చేసినట్లు సిఐ నరసింహులు తెలిపారు. ఆదివారం రాత్రి నందిపల్లె గ్రామంలో భార్యాభర్తల పంచాయితీలో ఇరుగ్రూపులకు చెందిన వారు ఘర్షణ పడ్డారు. ఈ సంఘటనలో పలువురు గాయపడ్డారు. దీంతో ఇరు గ్రూపులకు చెందిన వారు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సిఐ నరసింహులు 17 మందిపై కేసు నమోదు చేశారు. భర్త తరపున నందిపల్లెకు చెందిన మునవర్, అన్వర్, మారం శ్రీకాంత్‌రెడ్డితో పాటు 6 ఆరుగురిపై కేసు నమోదు చేశారు. భార్య తరుపున నేలతిమ్మాయపల్లెకు చెందిన పెద్ద బాదుల్లా, చిన్న బాదుల్లా, అబ్దుల్‌తో పాటు మరో ఐదుగురిపై కేసులు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

తాటి ముంజలకు భలే గిరాకీ

- వేసవి తాపం తీర్చడంతోపాటు ఆరోగ్యానిస్తాయి
- మార్కెట్‌లో వీటి ధర డజను రూ.100

ప్రజాశక్తి- పులివెందుల టౌన్

వేసవి రాగానే గుర్తుకు వచ్చేది తాటిముంజలు ఒకటి. వేసవి తాపం ఎక్కువగా ఉండడంతో వీటికి గిరాకీ పెరిగింది. వాటి ధర ప్రస్తుతం డజను రూ. 100 చొప్పున వ్యాపారులు విక్రయిస్తున్నారు. సహజ సిద్ధంగా లభించే పండ్లలో తాటి ముంజలు ఒకటి. తాటి చెట్లు ఎక్కువగా వంకలు వాగులు అది పరివాహక ప్రాంతాలలో దర్శనమిస్తాయి. ఏడాదికి ఒకసారి ఫలాలను అందిస్తాయి. చుట్టుపక్కల గ్రామాలైనా ఎర్రిపల్లి, అచ్చువల్లి, ఉలిమెళ్ళ నుంచి తాటికాయలను తీసుకువచ్చి పట్టణంలో విక్రయిస్తున్నారు. గతంలో కన్నా ఈ ఏడాది పంట తక్కువగా రావడంతో తాటి కాయల ధరలు పెంచారని, కాబట్టి తాము కూడా ధరలు పెంచాల్సి వచ్చిందని తాటి ముంజల వ్యాపారాలు అంటున్నారు . ఈ తాటి ముంజలు సగటు మనిషి ఆరోగ్యానికి ఎంతో తోడ్పాటును అందిస్తాయి. శరీరానికి కావాల్సిన ఎ,బి, సి విటమిన్లు, అలాగే ఐరన్ జింక్ పొటాషియం వంటివి సమృద్ధిగా ఉంటాయి. వీటిలో అధిక మొత్తంలో నీరు ఉండటం వల్ల శరీర బరువు తగ్గించడంలో ఎంతో ఉపయోగపడతాయి. అలాగే చికెన్ పాక్స్‌తో బాధపడే వారికి దురద నుంచి ఉపశమనం అందించి శరీరాన్ని చల్లగా మారుస్తాయి. వేసవిలో దొరికే ముఖ్యమైన పండ్లలో తాటి ముంజలు కూడా ఒకటి. ఇవి చూడటానికి జల్లిలా పట్టుకుంటే జారిపోయేంత మృదువుగా ఉంటాయి. తియ్యగా నోట్లో వేసుకుంటే కరిగిపోయే లా వాటి లోపలి

తాటి ముంజలు కొంటున్న జనం

భాగంలో నీరు ఉంటుంది. ఈ పండు శరీరానికి కలిగించే చలువ వల్ల దీన్ని ఐస్ ఆపిల్ అని కూడా పిలుస్తారు. ఎండాకాలం ప్రారంభం కాగానే మార్కెట్లో దర్శనమిస్తాయి. శరీరాన్ని చల్లబరిచే ఈ తాటి ముంజల్లో ఉండే పోషకాలు ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ఎండా కాలంలో ఎన్ని నీళ్లు తాగినా అది చెమట రూపంలో బయటకు వెళ్లి పోయి డి హైడ్రేషన్ సర్వసాధారణం. కాబట్టి ముంజల్లో నీటి శాతం అధికంగా ఉండడం వల్ల అనేక సమస్యలు మన శరీరం నుంచి పోతుంది. వేసవిలో శరీరానికి కావాల్సిన ఖనిజాలు, చక్కెరలను బ్యాలెన్స్ చేస్తాయి. కాబట్టి తాటి ముంజలను పొట్టు లేకుండా తింటే ఆరోగ్యానికి మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. వేసవిలో మాత్రమే లభించే తాటి ముంజల వల్ల ఉపయోగాలు ఉన్నాయని అర్థమవుతుంది.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా భోదన

ప్రత్యేక ప్రవేశ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ అధికారులు

ప్రజాశక్తి- ఖాజీపేట

కార్పొరేట్ తరహా పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు ఫలితాల్లో ఉన్నతంగా రాణిస్తూ దీటుగా నిలుస్తున్నాయని, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుతుందని సమగ్ర శిక్ష అభియాన్ అధికారులు విశ్వనాథరెడ్డి, వీరేంద్ర పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పత్తూరు మెయిన్, సుంకేసుల మెయిన్ పాఠశాలల్లో ప్రత్యేక ప్రవేశాల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నత పాఠశాలలో ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను బోధిస్తున్నారని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఇఒ నాగ స్వర్ణ లత, ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ, ఎంఆర్‌పిఎస్ సిబ్బంది వెంకటేశ్వర్ రెడ్డి సుజాత ఆశీర్వాదం పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ ఎంఇఒ శివప్రసాద్, జడ్‌పిహెచ్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు రెడ్డి సోమవారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై తల్లిదండ్రులకు వివరిస్తూ , కరపత్రాలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఒత్తిడి లేని నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. 1వ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగ ఆదేశానుసారం పిల్లలకు ఉచిత విద్య ప్రభుత్వం అంది స్తుందన్నారు. అర్హత అనుభవం గల ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుపు తున్నామన్నారు. హ్యాండ్ రైటింగ్ పై, క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెటా ్టమన్నారు. ఫ్యాన్లు లైట్లు బల్లలు గల విశాలమైన గదులలో విద్యాబోధన జరు గుతుందన్నారు. పుస్తకాలు, యూనిఫామ్, స్కూల్ బ్యాగ్, బెల్టు, బూట్లు, సాక్సులు ఉచితంగా ప్రతి విద్యార్థికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించబడుతోందని వివరి ంచారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు చంద్ర ఓబులరెడ్డి, నరసింహులు, రామయ్య, భాస్కర్ రెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెరుగైన విద్యాబోధన ఉందనివిద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉమామహేశ్వరి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కసనూరు, అగ్రహారం, వై.కొత్తపల్లి తదితర గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. సింహాద్రిపురంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థుల విద్యాభివృద్ధికి కావాల్సిన అన్ని సదుపాయాలు ఉన్నాయన్నారు. కామన్ మ్యాన్ కార్పొరేట్ పాఠ శాలగా ఉందని చెప్పారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలను సందర్శించి చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు పాల్గొన్నారు. **చాపాడు :** పాఠశాల అభివృద్ధికి అందరూ సహకరించాలని హెచ్ఎం ఇక్బాల్‌బాషా పేర్కొన్నారు. మండల పరిధిలోని మైత్రాయపల్లె ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం పాఠశాలను మోడల్ పాఠశాలగా ఎంపిక చేశారన్నారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యా ర్థులను పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం 2022-2023వ విద్యా సంవత్సంలో హెచ్ఎంగా పని చేసి గణిత బోధన సామగ్రి ప్రాజెక్ట్‌లో జాతీయ స్థాయిలో మెదటి స్థానంలో నిలిచిన నాగలక్ష్మిని నిసన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై శ్రీనివాసులరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

వివాద రహితుడు జాఫర్‌సాధిక్

ప్రజాశక్తి - చక్రాయపేట

ఎంఇఒ జాఫర్‌సాధిక్ వివాద రహితుడని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కొనియాడారు. ఇన్‌ఛార్జి ఎంఇఒగా విధులు నిర్వహిస్తూ ఈనెల 30న విరమణ చేయబోతున్న జాఫర్ సాధిక్‌కు సోమవారం మండలవిద్యావనరుల కేంద్రంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఇఒ వృత్తి పట్ల నిబద్ధత కల్గి ఉంటారని, నిరాడంబరుడని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అవిరళ కృషి చేశారని చెప్పారు. వీరపునాయునిపల్లె మండలంలో రెగ్యులర్ మండల విద్యాశాఖ అధికారిగా కొనసాగుతూ చక్రాయపేట, వేంపల్లె మండలాలకు ఇన్‌ఛార్జిగా మండల విద్యాశాఖ అధికారిగా కొనసాగారని చెప్పారు. మండలంలో పని చేస్తున్న ఉపా ధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అధికారులు, శ్రేయో భిలాషులు హాజరై ఆయనకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి - 2 టి.వి. రవికుమార్, విశ్రాంత మండల విద్యా శాఖాధికారి -2 రామచంద్రారెడ్డి, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంజీవ్ కుమార్, పివి రమణ, రామాంజులు,

ఎంఇఒ జాఫర్ సాధిక్‌ను సన్మానిస్తున్న ఎంఇఒ -2 రవికుమార్, ఉపాధ్యాయులు

కస్తూరిబా ప్రిన్సిపల్ ఎస్ గౌస్ ప్యారి, గండి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పి . సురేంద్రబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ రంతు బాషా, ఎస్‌టియు సంఘం నాయకులు శివారెడ్డి, కుళాయిబాబు, ఆపస్ నాయకులు వేల్పుల రామాంజనేయ ప్రసాద్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు

రసాయన రహిత ఉత్పత్తులు ఎంతో మేలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం : రసాయన రహిత ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలని మండల వ్యవసాయ శాఖ అధికారి శివ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలానికి చెందిన ఆదర్శ అభ్యుదయ రైతులు అరవిందనాథరెడ్డి, కసునూరు సాంబశివారెడ్డి, పైడిపాలెం వెంకట నాయుడును సోమవారం మహిళా సమాఖ్య భవనంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ ప్రజలు రసాయన రహిత పంట దిగుబడులను తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి పెద్ద పీట వేస్తుందన్నారు. ఇప్పటికే చాలామంది రైతులు ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపుతున్నారన్నారు. వినియోగదారులు సైతం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు కార్యక్రమంలో డిఆర్‌డిఎ ఎపిఎం మంజునాథ్, ప్రకృతి వ్యవసాయ మండల ఇన్‌ఛార్జి శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతికి నివాళి

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు) : మైదుకూరు మండలం వనిపెంట గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కె.జాఫర్ హుస్సేన్ సోమవారం వేకువజామున తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మైదుకూరు మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జాఫర్ హుస్సేన్ ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను తీర్చి దిద్దారన్నారు. ఉద్యోగ విరమణ చేసిన తర్వాత రాజకీయాలలో చేరి సర్పంచ్‌గా, ఎంపిటిసిగా, జడ్‌పి కో- ఆప్షన్ సభ్యుడిగా ఎన్నికై ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఠాధిపతి పాల్ ప్రకాష్ సగినాలకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - కడప

పీఠాధిపతిగా నూతనంగా నియమితులైన పాల్ ప్రకాష్ సగినాలను సోమవారం కడప నగరం మరియాపురంలో మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, వైసిపి కడప జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పాక సురేష్, బాలస్వామి రెడ్డి, పులి సునీల్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.P.No. 46/2022

O@V.విజయభాస్కర్ రెడ్డి, S/o పీరారెడ్డి, హిందూ, 53 సం॥, వైఎమ్ఆర్ కాలని, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా.
...పిటిషనర్/క్రెడిటార్

Vs

జి.శ్రీనివాసులు రెడ్డి, S/o నారాయణ రెడ్డి, హిందూ, 35 సం॥, డోర్‌నెం.3/111, లెక్కలవారిపల్లె గ్రామం, మైదుకూరు మండలం, కడప జిల్లా.
...1వ రెస్పాండెంటు

నోటీసు

పై నెంబరు క్రెడిటార్ I.P. ని 1వ రెస్పాండెంటు అయిన మీరు 2వ రెస్పాండెంటుకు విక్రయించిన డాక్యుమెంటును రద్దు కోరి దాఖలు చేసి ఉంటున్నారు. అట్టి పిటిషన్‌లో మీరు హాజరు అవుటకు గాను 27.06.2025వ తేదీన వాయిదా వుంటున్నది. సదరు వాయిదా నాడు మీకు ఏమైనా ఆక్షేపనలు ఉన్న యెడల పై కోర్టులో ఉదయం 10.30గం॥లకు ఖుద్దున గాని, వకీలు ద్వారా కాని తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున ఎక్సుపార్టీగా తీర్మానించవలెను.

వాయిదా తేది: 27.6.2025

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

జి.శ్రీనివాసులు, B.Com.,B.L.,
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

A.S.No. 78/2024

1. కె. సుబ్బుశన రెడ్డి ((పోతి) వారసులు).
2. కె.కుళ్లాయమ్మ, W/o లేట్ సుబ్బుశన రెడ్డి, హిందూ, 55 సం॥, సాకిన్, కోనవారిపల్లి గ్రామం, కొండాపురం మండలం, కడప జిల్లా. మరియు వగైరాలు.
...పిటిషనర్లు/అపిలెంట్లు

Vs

సి.వెంకటసుబ్బమ్మ @ లక్ష్మీదేవి, W/o సి.వెంకట నారాయణ రెడ్డి (లేటు), హిందూ, 55 సం॥, కోనవారిపల్లె గ్రామం, కొండాపురం మండలం, కడప జిల్లా. ...3వ రెస్పాండెంటు

నోటీసు

పై నెంబరు అప్పీలులోని 1వ రెస్పాండెంటు గతించినందున వారసులుగా మిమ్ములను ఆమె తరపున 3వ రెస్పాండెంటుగా చేర్చగోరుచు మరియు టైం లోపల దాఖలు చేయుటలో కలిగిన ఆలస్యమును మరునించ కోరుచు I.A.No. 896/2024, I.A.No.897/2024, I.A.No.898/2024 నెంబరు పిటిషన్‌లను దాఖలు చేసి వున్నారు. అట్టి పిటిషన్‌లో మీరు హాజరు అవుటకు గాను 4.7.2025వ తేదీన వాయిదా వుంటున్నది. సదరు వాయిదా నాడు మీకు ఏమైన ఆక్షేపనలు ఉన్న యెడల పై కోర్టులో ఉదయం 10.30 గం॥లకు ఖుద్దున గాని, వకీలు ద్వారా కాని తెలుపుకొనవలెను లేని యడల మీ పరోక్షమున ఎక్సుపార్టీగా తీర్మానించవలెను.

వాయిదా తేది: 4.7.2025

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

జి.శ్రీనివాసులు, B.Com.,B.L.,
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE HON'BLE SPECIAL MOBILE COURT-CUM-IVth ADDITIONAL JUNIOR CIVIL JUDGE; KADAPA

O.S.No.713/2022

1. S. Madhava Reddy S/o late Suryanarayana Reddy, aged about 69 years, Hindu, Bisiness, R/o D.No.6/1480, Sankarapuram, Kadapa City and District.
2. S. Siva Konda Reddy S/o Late S. Harinarayana Reddy about 60 years, Hindu, Business, R/o D.No.36/261-17-1, Reddy Colony, Chinna Chowk, Kadapa City and District..
3. S. Ravi Sankar Reddy, S/o Late S. Harinarayana Reddy about 60 years, Hindu, Business, R/o D.No.36/261-17-1, Reddy Colony, Chinna Chowk, Kadapa City and District.
4. S. Jaya Chandra Reddy, S/o Late S. Harinarayana Reddy about 60 years, Hindu, Business, R/o D.No.36/261-17-1, Reddy Colony, Chinna Chowk, Kadapa City and District.

...Plaintiffs

Vs

1. C. Ayyappa Krishana S/o Chinna Ayappa, aged about 73 years, Hindu, Business, R/o Kalamalla Village, yerraguntla Mandal, Kadapa District.

...Defendant

ప్రతివాదికి నోటీసు

పై దావాలోని వాదులు దావా ఆస్తిపై పర్మినెంట్ ఇంజక్షన్ కోరుచూ మీ పై దావా దాఖలు చేసివున్నారు. సదరు కేసు పై కోర్టులో 8.5.2025వ తేదీన మీ హాజరు నిమిత్తము వాయిదా వున్నది. కనుక పై తేదీన ఉదయం 10.30 గం॥లకు నీవు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకేమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో పరోక్షమున తీర్మానించబడును.

//కోర్టు ఉత్తర్వు మేరకు//

ఐ. జయరాజు, B.A.,B.L.,
ఐ. రూబేన్, M.A., L.L.B.,
అడ్వకేట్స్, కడప.
సెల్: 9440246263, 6303522310.

విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు.

ఇంటర్న్‌షిప్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల

ఒకేషనల్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ శిక్షణను 12 రోజులు శిక్షణ ఇచ్చినట్లు ఒకేషనల్ ఉపాధ్యాయులు చంద్రఓబుల్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో ఉన్న జడ్‌పిహెచ్ బాలుర పాఠశాలలో సోమవారం ఇంటర్న్ షిప్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్ర ఓబులరెడ్డి మాట్లాడుతూ ఐటిఐ కళాశాలలో, మీసేవ సెంటర్లలో, ఫొటోగ్రఫీలో నైపుణ్యం కలిగిన టెక్నీషియన్లతో విద్యార్థులకు శిక్షణ ఇప్పించామన్నారు. కంప్యూటర్‌లో ఉండే ఎలక్ట్రానిక్ పరికరాల సాధారణ మరమ్మతులను నేర్పించామని తెలిపారు. పలు రకాల ప్రాక్టికల్స్ నిర్వహించడం ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరిగిందని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామాంజనేయుల రెడ్డి, జనార్ధన్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి ఆలయ ఆవరణలో అన్నదానం

ప్రజాశక్తి - చాపాడు

అల్లాడుపల్లె దేవళాలు వీరభద్రస్వామి సన్నిధిలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి అన్నదాన సత్రంలో సోమవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరభద్ర స్వామికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరభద్ర స్వామి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పెరుగు నారాయణ యాదవ్, వెంకటేశ్వర రెడ్డి, వీరారెడ్డి, ఆర్యవైశ్య అన్నదాన సత్రం చైర్మన్ దోంతు సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు,ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

రైతులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

220 పశువులకు చికిత్స

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)

మైదుకూరు మండల పరిధిలోని వనిపెంటలో సోమవారం ప్రొద్దుటూరు పశువైద్య కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువైద్య కళాశాల ఫైనలియర్ స్టూడెంట్స్ ఇంటర్న్ షిప్‌లో భాగంగా ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ పశువైద్య శిబిరంలో 220 పశువులకు చికిత్సలు చేశామని ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఇందిరా తెలిపారు. ఇందులో గర్భకోశ వ్యాధుల చికిత్సలు, విత్తులు నొక్కుట, శస్త్ర చికిత్స , చూడీ నిర్ధారణ పరీక్షల , పశువులకు ఎద పరీక్షలు నిర్వహించారు. సాధారణ జబ్బులకు వైద్యం చేపట్టి మందులు అందజేశారు. జీవాలకు నట్టల నివారణ మందులు తాపించారు. పశు పోషణ పట్ల రైతులకు అవగాహన కల్పించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ వాణి, అధ్యాపకులు రేవతి, పృద్వీధర్ రెడ్డి, సుమిరన్, రాజ దీపిక, అంజలి, పశువైద్య అధికారి డాక్టర్‌సుధాకర్, జెఇఒ యశోద, ఎహ్‌చ్ఎ మీరావలి, మీరా కుమారి, లావణ్య , అటెండర్ సుబ్బరాయుడు, సుబ్రమణ్యం రైతులు పాల్గొన్నారు.

ఎడిఫై స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు పట్టణంలో ఎటువంటి ప్రభుత్వ గుర్తింపు లేకున్నా ముందస్తు అడ్మిషన్లు, ప్రచారాలు చేసుకుంటున్న ఎడిఫై స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు అధ్యక్ష, కార్యదర్శులు మేరి కుమార్, విశ్వనాథ్‌తెలిపారు. సోమవారం ప్రొద్దుటూరు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఎడిఫై స్కూల్ బిల్డింగ్ పూర్తి కాకముందే ఎటువంటి గుర్తింపు రాకున్నా ముందస్తు అడ్మిషన్లు, ప్రచారాలు పెద్ద పెద్ద హోర్డింగులు పెట్టి ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు చుట్టుపక్కల గ్రామాల్లో ప్రచారాలు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారుల ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోకుండా ప్రచార ఆర్భాటాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్లు చేస్తున్న స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

24న సింహాద్రిపురం మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి సింహాద్రిపురం :మండల సర్వసభ్య సమావేశం ఈనెల 24న నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కృష్ణమూర్తి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశాన్ని మండల పరిషత్ సభా భవనంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో 16 శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చి స్తామన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు. మండల స్థాయి అధికారులు సమావేశానికి వచ్చేటప్పుడు పూర్తిస్థాయి సమాచారంతో హాజరుకావాలని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE : KADAPA

G.W.O.P.No. 17/2025

1. Challa Koushik Simha Reddy, S/o Bala Narasimha Reddy, age 18 years, Student, Hindu.
2. Challa Yaswanth Simha Reddy, S/o Bal Narasimha Reddy, age 15 years, Student, Hindu, Petitioners 1,2, are minors represented by his natural guardian mother by name Challa Prasanna Kumari, W/o Bala Naraimha Reddy, aged about 43 years, Hindu, resident of 1/170, Panduranga Street, Moragudi Jammalamadugu Town, YSR Kadapa District.

...Petitioners

Vs

NIL. ...Respondents

PUBLIC NOTICE

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై దావాలోని పిటిషనర్స్ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని అమ్ముకొనుటకు పర్మిషను కోరుతూ దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు కేసు పై కోర్టు నందు 28.04.2025 తేదీన ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసి ఉన్నారు. కావున ఇందుకు గాను ఎవరికైనా అభ్యంతరం ఉన్న యెడల పై తెలిపిన తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని,వకీలు ద్వారా గాని హాజరై మీ అభ్యంతరాలు తెలుపుకోగలరు.

SCHEDULE

Item No.1: Kadapa district, Proddutur registration district, Ahobilapuram village fields are merged in Pulivendla Municipal arca in Survey No 82/2 A, in an extent of East-West 47 foot or 14.325 meters, North- South 19 foot or 5.791 meters is bounded by: East 30 foot road, West: Doddi Rasta, North Site of Srinivasa Reddy, South Site of Battala Nagaraju.

Item No.2: Kadapa district, Proddutur registration district, Pulivendula Sub district Pulivendla village fields are merged in Pulivendula Municipal area in Part of Plot No 162 in an extent of East- West 55 foot or 16.763 North- South 27 foot or 8.229 meters situated in Survey No 368 is bounded by : East: 40 Foot width Road, West Plot No 163, North: Plot No 161, South Remaining part of 33 foot of width site of Plot No 162.

//By Order of the Court//

CHAVVA SIVA PRASAD REDDY
Advocate for Petitioners,
Kadapa.